నమస్తే తెలంగాణ నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
24 జూలై 2024
పేజీలు 8

**సత్యదీప్ గుప్తా**

పర్వతారోహణలో భారత్‌కు చెందిన సత్యదీప్ గుప్తా మే 28న చరిత్ర సృష్టించాడు. మౌంట్ ఎవరెస్ట్, మౌంట్ లోట్సేను ఒక సీజన్‌లో రెండు సార్లు అధిరోహించడమే కాకుండా ఎవరెస్ట్ నుంచి లోట్సేకు 11 గంటల 15 నిమిషాల్లో చేరుకుని మరో రికార్డు సృష్టించాడు. 8,516 మీటర్ల ఎత్తు ఉన్న మౌంట్ లోట్సేను సోమవారం మధ్యాహ్నం, 8,849 మీటర్ల ఎత్తు ఉన్న మౌంట్ ఎవరెస్ట్‌ను రాత్రి 12:45 గంటలకు అధిరోహించాడు.

# ప్రపంచ క్రీడా సంబురం.. ప్రజ్వరిల్లాలి భారతదేశం

గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

## 33వ ఒలింపిక్స్

- 33వ ఒలింపిక్స్ ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో నిర్వహించనున్నారు. ఒలింపిక్స్‌కు పారిస్ వందేండ్ల తర్వాత ఆతిథ్యమివ్వనుంది. ఒలింపిక్స్ పారిస్‌లో నిర్వహించడం ఇది మూడో సారి. ఒలింపిక్స్ ఫ్రాన్స్‌లోని 16 నగరాల్లో జరుగుతున్నాయి. పారిస్ ఒలింపిక్స్ గేమ్స్‌కు 3 సార్లు 1900, 1924, 2024లో ప్రాతినిధ్యం వహించింది. గతంలో లండన్ కూడా 1908, 1948, 2012లో నిర్వహించింది.
- విశ్వక్రీడల్లో ఈసారి త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుందని భారత క్రీడాభిమానులు ఎదురుచూస్తున్నారు. పీవీ సింధు వరుసగా మూడో సారి పతకం సాధించాలని, హాకీలో గత వైభవాన్ని నిలబెడతారని, నీరజ్ చోప్రా తిరిగి జావెలిన్‌లో స్వర్ణం సాధిస్తాడని, సాత్విక్ జోడి బ్యాడ్మింటన్‌లో పసిడిని సాధించాలని, 2008 నుంచి క్రమం తప్పకుండా ఏదో ఒక పతకం సాధిస్తున్న రెజ్లింగ్ క్రీడాకారులు కూడా స్వర్ణ పతకం గెలవాలని అభిమానులు కోరుకుంటున్నారు.
- ఫ్రాన్స్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడం వల్ల రాజకీయ అనిశ్చితి, ఒలింపిక్స్‌కు ప్రధాన ఆకర్షణ అయిన సెన్ నదిలోని నీటి నాణ్యతపై ఆందోళన వంటి సమస్యలతో పారిస్‌లో ఒలింపిక్స్ ప్రారంభం కానున్నాయి.

సంక్షిప్త సమాచారం
ప్రారంభం– 2024, జూలై 26
ముగింపు– ఆగస్టు 11
ప్రారంభ వేదిక– సెన్ నదీ తీరంలోని జార్డిన్స్ డు ట్రోకాడెరో
ముగింపు వేదిక– స్టేడ్ డి ఫ్రాన్స్
ఐవోసీ అధ్యక్షుడు– థామస్ బాచ్
ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం– జూలై 14
ఫ్రాన్స్ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు– టోని ఎస్టాంగ్యూట్ (మాజీ కానోయిస్ట్)
భారత్ ఒలింపిక్ సంఘం అధ్యక్షులు– పీటీ ఉష
పారిస్ మేయర్– అనే హిడాల్గో
భారత క్రీడాకారుల బృందానికి చెఫ్ డి మిషన్– గగన్ నారంగ్
భారత పతాకధారులు– పీవీ సింధు (బ్యాడ్మింటన్), ఆచంట కమల్ (టేబుల్ టెన్నిస్)
ఒలింపిక్ ప్రారంభకులు– ఇమాన్యుయేల్ మాక్రాన్ (ఫ్రాన్స్ అధ్యక్షుడు) (రాజకీయ అనిశ్చితి వల్ల ఇంకా నిర్ణయించలేదు)
ఫ్రాన్స్ జాతీయ గీతం– లా మార్సెలైన్
ఒలింపిక్ మస్కట్స్– ఫ్రిజియన్ క్యాప్
మొత్తం పాల్గొనే దేశాలు– 206
మొత్తం క్రీడలు– 32
మొత్తం క్రీడాంశాలు– 329
పాల్గొనే క్రీడాకారులు– 10,672
మహిళా క్రీడాకారులు– 5250
క్రీడా వేదికలు– 16
క్రీడా విభాగాలు– 16
భారత్ నుంచి పాల్గొనే అథ్లెట్ల బృందం– 117
సిబ్బంది– 140
ఐవోసీ ఏర్పడింది– 1894, జూన్ 23
ఐవోసీ ప్రధాన కార్యాలయం– లౌసన్నే (స్విట్జర్లాండ్)

**వివరాలు**



- ప్రాచీన ఒలింపిక్స్‌ను మొదటిసారి క్రీ.పూ. 776లో గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో నిర్వహించారు.
- ఒలింపిక్స్‌ను క్రీ.శ. 393లో థియోడోసియస్ అనే గ్రీకు చక్రవర్తి రద్దు చేశాడు.
- ఆధునిక ఒలింపిక్స్‌ను మొదటిసారి 1896లో తిరిగి ఏథెన్స్‌లో ప్రారంభించారు.
- ఈ క్రీడల్లో 14 దేశాలకు చెందిన 241 మంది అథ్లెట్లు 43 క్రీడాంశాల్లో పాల్గొన్నారు.
- ఆధునిక ఒలింపిక్స్ పితామహుడిగా పియరీ డీ కోబర్టిన్ (ఫ్రాన్స్) గుర్తింపు పొందాడు.
- ఒలింపిక్స్‌ను నాలుగేండ్లకు ఒకసారి నిర్వహిస్తారు.
- ఒలింపిక్ క్రీడల నిర్వహణ కోసం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ)ని 1894, జూన్ 23న ఏర్పాటు చేశారు.
- ఐవోసీ మొదటి అధ్యక్షుడు డెమిట్రియస్ వికెలాస్
- ఒలింపిక్స్ క్రీడలు ఇప్పటివరకు ఆఫ్రికా ఖండంలో నిర్వహించలేదు.
- ఒలింపిక్స్ నినాదం: సిటియస్, ఆల్టియస్, ఫార్టియస్. ఈ లాటిన్ పదాలకు అర్థం అత్యంత వేగం, అత్యంత ఎత్తు, అత్యంత బలం.
- ఒలింపిక్స్ జెండా: ఆధునిక ఒలింపిక్ పితామహుడు పియరీ డి కోబర్టిన్ 1912లో 5 రింగుల వయాలు తెల్లటి బ్యాగ్రౌండ్‌పై తయారు చేశాడు. ఈ ఐదు వలయాలు ఐదు ఖండాలను సూచిస్తాయి.

**వలయాలు సూచించే ఖండాలు**

నీలం– యూరప్
నలుపు– ఆఫ్రికా
ఆకుపచ్చ– ఆస్ట్రేలియా
ఎరుపు– అమెరికా
పసుపు– ఆసియా

- ఈ ఐదు వలయాలతో కూడిన జెండాను 1920లో ఆంట్వెర్ప్ (బెల్జియం) ఒలింపిక్స్‌లో ఉపయోగించారు.

**ఒలింపిక్ జ్యోతి**

- ఒలింపిక్స్ జ్యోతిని తొలిసారి 1928 అమ్‌స్టర్‌డ్యామ్ (నెదర్లాండ్స్)లో ప్రజ్వలన చేశారు. క్రీడల వంద రోజుల ముందు తొలి ఒలింపిక్స్ జరిగిన గ్రామంలో నిర్వహించే ప్రత్యేక ఉత్సవంలో సూర్యకిరణాల సహాయంతో (పారా బోలిక్ మిర్రర్ మెథడ్) ఒలింపిక్ జ్యోతిని 6–4–2024న వెలిగించారు. దీన్ని ముందుగా సమీపంలోని గ్రీస్ నగరానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలకు పంపుతారు.
- ఒలింపిక్ జ్యోతి ఫ్రాన్స్ జాతీయ దినోత్సవమైన జూలై 14న పారిస్‌లోకి ప్రవేశించగానే 2016 రియో ఒలింపిక్స్ ఈక్వెస్ట్రియన్ పసిడి పతక విజేత వాలెట్ట అందుకున్నారు.
- మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా 1916లో, రెండో ప్రపంచ యుద్ధం కారణంగా 1939, 1944లల్లో ఒలింపిక్స్ నిర్వహించలేదు.
- పతకం: 8.5 సెంటీమీటర్ల వ్యాసం ఉండే పతకాలపై గ్రీకు విజయ దేవత నైక్, మరో వైపు పారిస్ ఒలింపిక్ చిహ్నం ఉంటుంది.
- ప్రారంభంలో 1896లో ఏథెన్స్‌లో విజేతకు రజతం, రన్నరప్‌గా నిలిచిన వారికి కాంస్యం ఇచ్చేవారు.
- 1904 నుంచి స్వర్ణం, రజతం, కాంస్య పతకాలు ఇవ్వడం ప్రారంభించారు.
- 1960 రోమ్ ఒలింపిక్స్ నుంచి అథ్లెట్ల మెడలో వేసే పద్ధతిని ప్రవేశ పెట్టారు.
- ఐవోసీ కొన్ని ప్రమాణాలను నిర్దేశించింది. ఒలింపిక్ పతకానికి ఒక వైపు క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్న వేదికల వివరాలు, లోగో ఉంటాయి. మరో వైపు గ్రీకు దేవత నైక్ బొమ్మ కూడా ఉంటుంది.
- పతకంలో తొలి క్రీడలు జరిగిన పానాథోనికో స్టేడియం కూడా కనిపిస్తుంది.

**ఒలింపిక్స్‌లో భారత్**

- 1900 నుంచి ఒలింపిక్స్‌లో భారతీయుల ప్రస్థానం ప్రారంభమైంది. భారత్ తరపున బరిలోకి దిగిన ఏకైక బ్రిటిష్ అథ్లెట్ నార్మన్ ప్రిచర్డ్. పురుషుల 200 మీ. పరుగు, 200 మీ. హార్డిల్స్‌లో రెండు రజత పతకాలు సాధించాడు.
- 1920 నుంచి స్వదేశీ అథ్లెట్లు ఒలింపిక్స్‌లో పోటీపడుతుండగా 1928లో తొలిసారి భారత్ హాకీలో స్వర్ణపతకాన్ని సాధించింది.
- స్వాతంత్ర్యానంతరం భారతదేశం 1948లో లండన్‌లో జరిగిన 14వ ఒలింపిక్స్‌లో తొలి సారి పాల్గొన్నది.
- భారత్ ఇప్పటివరకు 25 ఒలింపిక్స్‌లో పాల్గొని 35 పతకాలు సాధించింది. వీటిలో స్వర్ణాలు (10), రజతం (9), కాంస్యం (16) ఉన్నాయి.
- ఒలింపిక్స్‌లో వ్యక్తిగత పతకం గెలిచిన భారత తొలి అథ్లెట్‌గా నార్మన్ ప్రిచర్డ్ రికార్డుల్లోకెక్కాడు. అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం రాకపోవడంతో అతడిని బ్రిటన్ అథ్లెట్‌గా పరిగణించేవారు.
- 1952లో కేడీ జాదవ్ (రెజ్లింగ్) ఒలింపిక్స్‌లో వ్యక్తిగత పతకం (కాంస్యం) సాధించిన మొదటి స్వదేశీ అథ్లెట్‌గా రికార్డులోకెక్కాడు.
- 1952 హెల్సింకిలో జరిగిన ఒలింపిక్స్‌లో తొలిసారి భారతీయ మహిళలు పాల్గొన్నారు.
- 2008 బీజింగ్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో తొలి వ్యక్తిగత స్వర్ణ పతకం సాధించింది– అభినవ్ బింద్రా (షూటర్)
- విశ్వ క్రీడల్లో పతకం అందుకున్న తెలుగు వ్యక్తి కరణం మల్లీశ్వరి (కాంస్యం). 2000 సిడ్నీ ఒలింపిక్స్‌లో ఆమె వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్యం సాధించింది.
- వ్యక్తిగత విభాగంలో రెండు పతకాలు సాధించిన తొలి భారత అథ్లెట్ రెజ్లర్ సుశీల్ కుమార్. ఈయన 2008 బీజింగ్‌లో కాంస్యం, 2012 లండన్‌లో రజతం సాధించాడు.
- ఒలింపిక్స్‌లో మహిళల వ్యక్తిగత విభాగంలో రెండు పతకాలు సాధించిన మహిళ పీవీ సింధు. 2026లో రజతం, 2021లో కాంస్యం సాధించింది.
- భారత్ నుంచి ట్రాక్ అండ్ ఫీల్డ్ నుంచి తొలి స్వర్ణం సాధించిన అథ్లెట్‌గా జావెలియన్ త్రోయర్ నీరజ్ చోప్రా నిలిచాడు.
- అత్యధిక పతకాలు హాకీలో సాధించిన తర్వాత రెజ్లింగ్‌లో 7 పతకాలు దక్కాయి.
- 2008 నుంచి కనీసం ఒక పతకమైన రెజ్లింగ్ నుంచి వస్తుంది. ఈసారి 2020 టోక్యోలో రజతం సాధించిన రవి దహియ, కాంస్యం నెగ్గిన బజరంగ్ పునియా ఈ పారిస్ ఒలింపిక్ పోటీలకు అర్హత సాధించలేదు. ఈసారి రెజ్లర్ల విభాగం నుంచి ఆరుగురు సిద్ధమవుతున్నారు. వారు.. హరియాణకు చెందిన వినేశ్ ఫోగట్ (50 కేజీలు), అంతిమ్ పంగల్ (53 కేజీలు), అన్షు మలిక్ (57), నిషా దహియా (68), రీతిక హూడా (76), అమన్ సెహ్రావత్ (57).
- భారత్ ఒలింపిక్స్‌లో హాకీ విభాగంలో ఇప్పటివరకు 8 స్వర్ణ పతకాలు సాధించింది.
- భారత్ వరుసగా హాకీలో ఆరుసార్లు 1928, 1932, 1936, 1948, 1952, 1956లో బంగారు పతకాలు సాధించి డబుల్ హ్యాట్రిక్ సాధించింది.

**పారిస్ ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు**

- భారత్ నుంచి పారిస్ ఒలింపిక్స్‌కు 117 మంది అథ్లెట్లు పాలొంటున్నారు. ఇందులో 47 మంది మహిళలు, 70 మంది పురుషులు. 16 క్రీడల్లో పాల్గొంటున్నారు.
- దీనిలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన మహిళా షాట్‌పుట్ క్రీడాకారిణి అబాకతవా పేరు లేదు. ప్రపంచ ర్యాంకింగ్స్ ఆధారంగా అబాకతువా పేరు ఎందుకు తొలిగించారన్న దానిపై స్పష్టత లేదు.
- పాల్గొనే క్రీడలు ఆర్చరీ (6), అథ్లెటిక్స్ (29), బ్యాడ్మింటన్ (7), బాక్సింగ్ (6), ఈక్వెస్ట్రియన్ (1), గోల్ఫ్ (4), హాకీ (19), జూడో (1), రోయింగ్ (1), షూటింగ్ (21), స్విమ్మింగ్ (2), సెయిలింగ్ (1), టేబుల్ టెన్నిస్ (8), టెన్నిస్ (3), వెయిట్ లిఫ్టింగ్ (1), రెజ్లింగ్ (6).
- అతిపిన్న వయస్సు గల అథ్లెట్: కర్ణాటకకు చెందిన ధినిధి దేసింగు (14). 200 మీ. ఫ్రీ స్టైల్ విభాగంలో పాల్గొంటుంది.
- అతిపెద్ద వయస్సు గల అథ్లెట్: కర్ణాటకకు చెందిన రోహన్ బోపన్న (44). మూడో సారి ఒలింపిక్స్‌లో పాల్గొంటున్నాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్ గెలుచుకున్నాడు. నంబర్ వన్ ర్యాంకు దక్కించుకున్న అతిపెద్ద వయస్సు గల ఆటగాడిగా నిలిచాడు. శ్రీరామ్ బాలాజీతో కలిసి పారిస్‌లో జరగనున్న ఒలింపిక్స్ డబుల్స్‌లో పాల్గొంటున్నాడు.

**తెలంగాణ క్రీడాకారులు**

1) నిఖత్ జరీన్, నిజామాబాద్ (బాక్సింగ్)
2) ఆకుల శ్రీజ, హైదరాబాద్ (టేబుల్ టెన్నిస్)
3) ఇషా సింగ్, హైదరాబాద్ (షూటింగ్). మహిళల 25 మీ. స్పోర్ట్స్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లో పాల్గొంటుంది.

- తెలుగు రాష్ట్రాల నుంచి షట్లర్లు సింధు, సాత్విక్, బాక్సర్ నిఖత్ (నిజామాబాద్) షూటర్ ఇషాసింగ్, టీటీ ప్లేయర్ శ్రీజ, అథ్లెట్లు జ్యోతి ఎర్రాజీ (విశాఖపట్నం), జ్యోతిక శ్రీ (తణుకు), ధీరజ్ బొమ్మదేవర (పశ్చిమ గోదావరి) ఒలింపిక్స్‌లో పాల్గొంటున్నారు.

**హాకీలో భారత్ సాధించిన పతకాలు**

| | సంవత్సరం | వేదిక | దేశం | పతకం |
|---|---|---|---|---|
| 1) | 1928 | అమ్‌స్టర్‌డామ్ | నెదర్లాండ్స్ | స్వర్ణం |
| 2) | 1932 | లాస్ ఏంజెల్స్ | అమెరికా | స్వర్ణం |
| 3) | 1936 | బెర్లిన్ | జర్మనీ | స్వర్ణం |
| 4) | 1948 | లండన్ | బ్రిటన్ | స్వర్ణం |
| 5) | 1952 | హెల్సింకి | ఫిన్లాండ్ | స్వర్ణం |
| 6) | 1956 | మెల్‌బోర్న్ | ఆస్ట్రేలియా | స్వర్ణం |
| 7) | 1960 | రోమ్ | ఇటలీ | రజతం |
| 8) | 1964 | టోక్యో | జపాన్ | స్వర్ణం |
| 9) | 1968 | మెక్సికో సిటీ | మెక్సికో | కాంస్యం |
| 10) | 1972 | మ్యూనిచ్ | ఎఫ్‌ఆర్ జర్మనీ | కాంస్యం |
| 11) | 1980 | మాస్కో | రష్యా | స్వర్ణం |
| 12) | 2020 | టోక్యో | జపాన్ | కాంస్యం |

**భారత్ సాధించిన పతకాలు**

| | క్రీడ | స్వ | ర | కా | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1) | హాకీ | 8 | 1 | 3 | 12 |
| 2) | షూటింగ్ | 1 | 2 | 1 | 4 |
| 3) | అథ్లెటిక్స్ | 1 | 2 | 0 | 3 |
| 4) | రెజ్లింగ్ | 0 | 2 | 5 | 7 |
| 5) | బ్యాడ్మింటన్ | 0 | 1 | 2 | 3 |
| 6) | వెయిట్ లిఫ్టింగ్ | 0 | 1 | 1 | 2 |
| 7) | బాక్సింగ్ | 0 | 0 | 3 | 3 |
| 8) | టెన్నిస్ | 0 | 0 | 1 | 1 |
| | మొత్తం | 10 | 9 | 16 | 35 |

**అనంతారపు కృష్ణయ్య,**
**డైరెక్టర్,**
**శ్రీసాయి కోచింగ్ సెంటర్,**
**కోదాడ,**
**9948750605**

